




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 25 జూన్ 2025


# వ్యవసాయాన్ని పండుగ మార్చింది ప్రజా ప్రభుత్వం

## : దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



- రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ.
- జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ.425.17 కోట్లు జమ.
- 18 నెలల కాలంలో రాష్ట్రంలో 80,000 కోట్ల

రూపాయలు వ్యవసాయ అభివృద్ధికి కేటాయింపు.





మిగతా 8లో

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం

## : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మిగతా 4లో

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

## : రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ ఏర్పాట్లు
- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు
- ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు.

మిగతా 4లో

సూర్య
www.suryaa.com
బుధవారం
25 జూన్ 2025

# కేఏపాల్ గమ్ చారిటీ సిటీ గ్రేస్ ల్యాండ్ హై స్కూల్లో అడ్మిషన్లను ప్రారంభం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండల పరిదిలో గల కేఏపాల్ గమ్ చారిటీ సిటీ గ్రేస్ ల్యాండ్ హై స్కూల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతిలో చేరేందుకు అడ్మిషన్లను ప్రారంభించినట్లు గ్రేస్ ల్యాండ్ పాఠశాల మేనేజర్ మోహన్ దాస్ ఈ సందర్బంగా తెలిపారు. సదాశివపేట మండల పరిధిలోని మద్దికుంట శివారులోని కేఏపాల్ గమ్ చారిటి సిటీలోని గ్రేస్ ల్యాండ్ స్కూల్ లో అనాధలు, పేద పిల్లలకు ఉచిత విద్యాబోధనలు చేస్తామన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థులందరికీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని బాల, బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు ఉన్నాయి అన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థులు గమ్ చారిటీ సిటీలోని గ్రేస్ ల్యాండ్ హైస్కూల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

స్కూల్ లో అన్ని సబ్జెక్టులు చెప్పడానికి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. అనుభవం కలిగిన అర్హులైన అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కేఏపాల్ గమ్ చారిటీ సిటీలోని గ్రేస్ ల్యాండ్ హై స్కూల్ కార్యాలయంలో లేదా మొబైల్ నెంబర్ 9347189902 లో సంప్రదించాలని మేనేజర్ మోహన్ దాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# మండలం లో మారకద్రవ్యల నిర్మూలన, అవగాహన కార్యక్రమం




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పట్టణ పోలీస్ శాఖ సదాశివపేట వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్య నిర్మూలన, అవగాహన కార్యక్రమ వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు గ్రామంలోని హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విద్యార్థి ని విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత పాల్గొనగా సదాశివపేట పట్టణ తహసిల్దార్ సరస్వతి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడమే కాకుండా, మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమాణాలు గురించి గ్రామ ప్రజలకు, విద్యార్థుల కు ఈ సందర్బంగా వివరించడం జరిగింది.

# రాయికోడ్ లో రైతు భరోసా

## : విజయోత్సవ సంబరాలు పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు రాయికోడ్ లో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు రైతు నేస్తం రైతు భరోసా విజయోత్సవ సంబరాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి రైతు వేదిక వరకు ర్యాలీగా బయలుదేరి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు నిర్వహించడం జరిగింది 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అని తెలిపారు మండలంలోని రైతులు మరియు పార్టీ నాయకులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం రైతులందరూ ప్రజా ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేవలం 18 నెలలోనే రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు బోనస్సు అందించిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని వారు కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, మండల యూత్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ బాసిత్ పటేల్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మాజీ సర్పంచ్ అలీమోద్దీన్, నాయకులు రఫీక్ మియా, చరణ్, సుశాంత్ కుమార్, ఖదీర్, సునీల్,మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లకు చిత్రపటాలకు క్షీరాభిషేకం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా నిధులను ఏకకాలంలో రైతుల ఖాతాలో జమ హర్షించదగ్గ విషయమనిరైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గూడులేని నీరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసివారికి ఆశ్రయాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.అనంతరం టపాకాయలు పేల్చి ఒకరికొకరు మిఠాయిలను పంచుకొని వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు బాజా రమేష్, పంజా మహేందర్,నసీరుద్దీన్, ఋషికేష్, అంజిరెడ్డి, బోయిని చంద్రం,శ్రీనివాస్ నాయక్,లింగస్వామి, వై వెంకటేశం, బొమ్మన శ్రీనివాస్, తుమ్మల రమేష్,లీడర్ఎల్లం, మ్యాదరినర్సింలు,బన్నీ,స్వామి గౌడ్,లక్ష్మణ్ గౌడ్,రాజు నాయక్,నాగరాజు, శ్రీశైలం, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం నుండి సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే రైతు భరోసా సంబరాలకు సదాశివపేట మండలం నుండి రైతులు భారీ ఎత్తున్న బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్, వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్, దశరథ్, గోపాల్, బసవరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాపన్నపేట మేజర్ న్యూస్: వెనక నుండి కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల



కేంద్రం పాపన్నపేట శివారులో దారిదేవుని శివాలయం వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు.. పెద్ద శంకరంపేట మండలం జుక్కల్ గ్రామానికి చెందిన మచుకూరి లక్ష్మయ్య(67) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. .మంగళవారం ఉదయం తన టీవీఎస్ ఎక్స్ఎల్ పై తమ బంధువుల ఇంటికి వెళ్లాడు.తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో పాపన్నపేట శివారులోని రాగానే వెనక నుంచి వస్తున్న కారు అతి వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి లక్ష్మయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు .కుమారుడు సంగమేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కొల్చారం మేజర్ న్యూస్... మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో రైతు వేదికలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను వేడుకలను ఘనంగా నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది. తొమ్మిది రోజులలో 9000 కోట్లు తెలంగాణ యావత్ రైతాంగానికి రైతు భరోసా నిధులు విడివేసిన సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గ సభ్యులకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జికి రాజిరెడ్డి కి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ దినోత్సవము ను విజయవంతం చేయండి

## : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోల్కుందే మోహన్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోలుకుందే మోహన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 తేదీన జరిగే జెండా ఆవిష్కరణ దినోత్సవం సందర్బంగా ఆత్మకూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ దినోత్సవం కోసం జెండా దిమ్మక్కు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దలు వీఎస్ రాజన్న, పెద్ద గీత మాదిగ రావడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ సభ్యులు వారికి ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ఇంచార్జ్ ఆత్మకూర్ రాములు మాదిగ, కిష్టపురం రాజన్న, వెల్టూర్ దేవన్న మాదిగ, ఆత్మకూర్ అధ్యక్షుడు అలంపల్లి నర్సింలు, లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో రైతు వేదికలో రైతు సంబరాలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : రైతులను రాజుగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంబరాలలో భాగంగా తూప్రాన్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించిన వీడియో కాన్ఫరెన్స్ను రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసానిధులు తమ అకౌంట్లో జమ చేయడంతో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ సంతోష్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ శ్రీకాంత్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో జరిగిన ముఖ్యమంత్రి సందేశాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి సింధు ఆధ్వర్యంలో రైతులు తిలకించారు .అలాగే మనోహరాబాద్ మండలం మనోహరాబాద్ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి స్రవంతి కుచారం రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు సచిన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులు తిలకించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాదేశం రవీందర్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, మాజీ వార్డ్ నెంబర్ దుర్గం నాగేష్, శ్రీకాంత్ రెడ్డి.

## వట్టిపల్లి మండల కేంద్రంలో, ఘనంగా రైతు భరోసా సంబరాలు

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు రైతు భరోసా సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా రాజనర్సింహ, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు. ఆత్మ కమిటీ అధ్యక్షులు కచూర్ రావు మాట్లాడుతూ, 9రోజులలో 9000 కోట్ల రూపాయలు విడుదల చేసి, ఇప్పటివరకు ఒక్క కోటి 49 లక్షల 39వేల ఒక వంద 11 1ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. గత ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వగా! మా ప్రభుత్వం 12,000 రూపాయలురైతు భరోసా ఇస్తుంది అన్నారు. తదనంతరం రైతు వేదిక వద్ద రైతు భరోసా సంబరాలు జరుపుకొని, (సీఎం రేవంత్ రెడ్డి) వీడియో కాన్ఫరెన్స్ను వీక్షించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్ కచూర్ రావు, మాజీ ఎంపీపీ విటల్ ,ఎంఆర్ఓ శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాస్ రెడ్డి ,



దిగంబరావ్, నాగయ్య, హబీబ్. నారాయణ గౌడ్ ,కాజా, సంగారెడ్డి, గోపాల్ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ



రామాయంపేట మేజర్ న్యూస్ : యాదవుల హక్కుల కోసం పోరాడాలని, రాజకీయ ఆర్థికంగా బలోపేతం కావాలని బీసీ జనసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు యాదవ సంఘం రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు ఈనెల 30న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ మంగళవారం రామాయంపేటలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా తమాషా ప్రకారం యాదవులకు ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని,యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 10 కోట్లు కార్పొరేషన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ సభ నిర్వాహకులు మేకల కృష్ణ యాదవ్, యాదవ సంఘం నాయకులు పులపల్లి యాదగిరి యాదవ్, పూడెం దేవరాజ్ యాదవ్ ,బసనపల్లి రాజు యాదవ్ తాడెం మల్లయ్య, అన్నమైన పోచయ్య, బత్తుల రాజు, బత్తుల రవి, బత్తులశ్రీశైలం,ఎర్రగోల రాములు అన్నమైన రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సంబరాలు : వ్యవసాయ అధికారి గణేష్



కొండాపూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కోసం రూపొందించిన రైతు భరోసా విజయోత్సవాల 9 రోజులలో 9 వేల కోట్లకు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు రైతుల నిర్దేశించి ప్రసంగించడం జరిగింది. రైతు భరోసా పథకం కింద మన మండలానికి 15.31కోట్లకు గాను ఇప్పటి వరకు 14.44 కోట్లు రైతుల ఖాతాలో జమ



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, మండల వ్యవసాయ అధికారి గణేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గారూ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ గారూ పిఏసిఎస్ గొల్లపల్లి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డీ గారూ, ఆత్మ డైరెక్టర్ మోతిలాల్ రమేష్ గార్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవి, మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు మరియు , రైతులు పాల్గొన్నారు.

## పుల్కల్ మండలంలో ఘనంగా రైతు భరోసా పండగ సంబరాలు

**● ప్రజాపాలన లో ప్రజలు ఆనందంగా రైతులు సంతోషంతో ఉండాలని ప్రభుత్వం తపన : రైతు వేదికలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి**



పుల్కల్ మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గోంగ్లూరు, పుల్కల్, పెద్దారెడ్డిపేట్ గ్రామాలలో రైతు భరోసా పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలలో జరిగిన ముఖ్యమంత్రి సంభాషణ లో రైతుల గురించి మాట్లాడిన తీరు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏమేమి కావాలో అవన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఆయన తెలిపారు రైతు భరోసా ద్వారా అనేకమంది రైతులకు పెట్టుబడి సాయం లభించడం వారికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ప్రజల తరఫున రైతుల తరఫున అభినందనలు తెలిపారు రెండు లక్షల వరకు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ పార్టీ వలనే అయ్యిందని ప్రజలకు నేస్తంగా ప్రభుత్వం పనిచేస్తుందని మునుముందు ఇంకా సంక్షేమ పథకాలు ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు రైతుల ముందు భవిష్యత్తు కోసమే 160 కోట్లతో కెనాల్ సీసీ పనులు ప్రారంభించడం జరిగిందని రైతు మేలుకొరకే ప్రభుత్వం నుండి వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందు చూపుతో అనేక పెద్ద పెద్ద పనులను చేస్తున్నాడని మండలంలోని ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ తరఫున రైతుల తరఫున మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఏవో చైతన్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ య-ువజన అధ్యక్షులు ఉదయ్, మాజీ ఎంపీటీసీ లింగం, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేతరి పోచయ్య, లక్ష్మారెడ్డి, దామోదర్,బుచ్చం,కృష్ణయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పేట రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.. రైతులు.. అధికారులు తిలకించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాదం కృష్ణ.. ఏ ఈ ఓ లు.. నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో ఘనంగా రైతుభరోసా సంబరాలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు వారి అకౌంట్ లలో వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య సమక్షంలో రైతుభరోసా సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా మార్కెట్ కార్యాలయం నుండి టపాసులు కాలుస్తూ ఆనందోత్సహాలతో నినాదాలు చేస్తూ ఏఐసిసి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ,మంత్రుల చిత్రపటాలకు పాలభీషేకం చేసి,పురవిధులగుండా ర్యాలీగా వచ్చి రైతువేదిక నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చేసిన ప్రసంగం ను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.

ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), ఆలయ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదరినాథ్ పాటిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్,ఉద్యానవన అధికారి మౌనిక,రాయికోడ్ మండల తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీఓ షరీఫ్, ఎస్సై నారాయణ, ఎమ్మార్వో ప్రభులు, ఆర్ఐ శ్రీకాంత్, వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో డ్రగ్స్

**– సైబర్ నేరాలపై అవగాహన : ఎస్సై పోచయ్య**




రేగోడు మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అల్లాదుర్గం సీఐ రేణుక సూచనలతో మంగళవారం రేగోడు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో మరియు కాలేజీలో విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక ఎస్సై పోచయ్య డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

## : రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

***(మొదటి పేజి తరువాయి )*** పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారుప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న లిఅటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు.గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి హౌసింగ్ చలపతిరావు, పిడి డిఆర్డిఏ జ్యోతి, అటవీ శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం

## : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా ఈరోజుకి రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి మంగళవారం నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇది ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ



కలిసి పనిచేస్తున్నారన్నారు రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : గంజాయి, మత్తు పదార్థాల వినియోగంతో యువత జీవితాలు చిన్నాభినం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ తెలిపారు. అంతర్జాతీయ మదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి నేతృత్వంలో PPL క్రికెట్ గ్రాండ్ లో యువతకు మదకద్రవ్యాల పై అవగహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చెహించారు. యువత మదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని పొన్న రాజేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ ఆకస్మిక తనిఖీ

## - అక్రమ మట్టి తవ్వకాలపై సీరియస్



కంది మేజర్ న్యూస్ : అక్రమ మట్టి తవ్వకాలపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో కంది తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్డిఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా అక్రమ మట్టి రవాణాలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

భూ-భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారాన్ని త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్యాలయంలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆర్డిఓ, ప్రజలకు వేచి ఉండేలా కాకుండా జవాబుదారీగా సేవలందించాలని సూచించారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఏవిధమైన ఆలస్యం జరగరాదని నాయబ్ తహసీల్దార్ కిరణ్ కుమార్‌ను ఆదేశించారు. భూమి సమస్యల పరిష్కారంలో కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, గిర్దావర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు: జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్





సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు అన్ని అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీశ్ తెలిపారు. మంగళవారం సంగారెడ్డిలోని బాలుర బీసీ వసతి గృహంలో విద్యార్థులకు కార్పెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన వాతావరణం ఏర్పరిచేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సాయంత్రం సమయంలో ప్రత్యేక ట్యూటర్లను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

వసతి గృహాల్లో భద్రత, పరిశుభ్రత, విద్యా వాతావరణం మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికే కృషి చేస్తుందని జగదీశ్ స్పష్టం చేశారు.

# రైతు బాంధవుడు పడమటిరెడ్డి అనంత్ రెడ్డి

**● సేవలో ముందుండే నాయకుడు ● అనంత్ రెడ్డి లాంటివారు ఊరికి ఒక్కరు ఉంటే చాలు**
**● రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం మొట్టమొదటిది ● రైతులకు భరోసా వ్యవసాయ పెట్టుబడికి ఆసరా**
**● 20 లక్షల రూపాయలతో 400 రైతు కుటుంబాలకు ఉచితంగా రైతులకు ఎరువుల పంపిణీ**





కొండాపూర్ మేజర్ న్యూస్ : అశోకుడు చెట్లు నాటించెను రాజులు అలా చేశారు పాలకులు ఇలా చేశారు ప్రజల కోసం ఏదేదో చేశారని చరిత్ర చదువుకున్నాం ఆ ప్రభుత్వం అది చేసింది ఈ ప్రభుత్వం ఇది చేసింది ఆ ముఖ్యమంత్రి ఆ పథకాన్ని తీసుకొచ్చాడు ఈ ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తీసుకొచ్చాడు అని నిత్యం చెప్పుకుంటాం. ఆయన ఎంపి కాదు. ఎమ్మెల్యే కాదు. సినీ స్టార్ కాదు. పారిశ్రామిక వేత్త కాదు. ఎన్నారై కాదు భూ స్వామి కాదు సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ద గ్రేట్ వన్ అండ్ ఓన్లీ పడమటి అనంత్ రెడ్డి తన సొంత గ్రామమైన గుంతపల్లి గ్రామస్తులు ఏ పుణ్యం చేసుకున్నారో కానీ ఆయన ఆయన ఆ ఊర్లో పుట్టడమే వారికి ఓ వరం. నాడు వ్యవసాయం చేసిన రైతులకు ఆసరాగా చేతి కర్రలతో ప్రారంభమైన సామాజిక సేవ నేడు గ్రామంలోని రైతులకు ఉచితంగా వ్యవసాయానికి తోడ్పాటు అందించేందుకు 20 లక్షల రూపాయలతో ఎరువులు కొనుగోలు చేసి 400 రైతు కుటుంబాలకు పంపిణీ చేశారు. 20 : 20 :0: 13. 1200 బస్తాలు. 1000 బస్తాలకు పైగా యు రియాతో కలిపి 400 కుటుంబాలకు పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారి.

అనంత్ రెడ్డి లాంటివారు ఊరికి ఒక్కరు ఉంటే వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించవచ్చు. అనంత్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నారైలు ఆర్థికంగా ఎదిగిన వారు. తమ గ్రామంలోని రైతులకు తోడ్పాటు అందించాలని కోరుకుందాం. గుంతపల్లి గ్రామ రైతులు తమకు వ్యవసాయ పెట్టుబడి కోసం ఎరువులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

**అనంతరెడ్డి స్పందిస్తూ....**

దేశానికి వెన్నుముక అన్నం పెట్టే రైతన్న రైతన్నకు కష్టం వస్తే ఆదుకునేందుకు తన వంతు సహాయంగా సహాయం చేయడం ఎంతో గర్వంగా ఉందని రైతు బాగుంటేనే ఊరు బాగుంటుంది ఊరు బాగుంటేనే దేశం బాగుంటుంది. అనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని ఆయన తెలిపారు గ్రామ సేవలో నిరంతరంగా ముందుండే యువ నాయకుడు శ్రీ అనంత్ రెడ్డి మరోసారి తన సత్భావనను చాటుకున్నారు. ఖరీఫ్ సీజన్ను దృష్టిలో ఉంచుకొని, గుంతపల్లి గ్రామంలోని రైతులకు అత్యవసర రసాయన ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ చర్యతో రైతుల మధ్య సంతృప్తి, విశ్వాసం పెరిగింది.

ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై అనంత్ రెడ్డి ని అభినందించారు. "ఇప్పటి పరిస్థితుల్లో ఎరువులు దొరకటం




కూడా కష్టం. కానీ ఆయన ముందుగానే వీటిని తీసుకొచ్చి పంపిణీ చేసినందుకు మేమంతా రుణపడి ఉంటాం," అని రైతు తెలిపారు.

**గత సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను గెలిచినవి:**

అనంత్ రెడ్డి గతంలో కూడా పలు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామిగా వ్యవహరించారు.

# వర్షం మాటున విష వ్యర్థా జలాలు విడుదల పి సి బి అధికారులకు సమాచారం అందించిన స్థానికులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున శ్రీకృష్ణ ఫార్మసిటికల్స్ లిమిటెడ్ పరిశ్రమ పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేశారు. పరిశ్రమ తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్థాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ ఫార్మసిటికల్ లిమిటెడ్ పరిశ్రమ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో రసాయన వ్యర్థా జలాలను విడుదల చేయడంపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదు సీఐ ఎం.రవీందర్ రెడ్డి పిలుపు




జిన్నారం మేజర్ న్యూస్:మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదని ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం, సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను



కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.అనంతరం మొక్కలు నాటిన ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల భాగంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చెసిన ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మొక్కలు నాటారు.పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి భాద్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం ఎస్ ఐ లు దశరథ, కిష్ట రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు 156 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 165 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు రాజీవ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారి వెంట మున్సిపల్ నాయకులు తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు మహిళలు, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ డేతో సంకెళ్లు

**డాక్టర్ దాసి నాగరాజు**



కొంపల్లి, మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రశ్నించిన అతి చీకటి కాలం ఎప్పుడు ఉందంటే, అది 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకూ విధించిన ఎమర్జెన్సీ (ఆపత్‌కాలం). భారత రాజ్యాంగ చరిత్రలో ఇదొక తీవ్రమైన క్రమం తప్పిన ఘట్టం. ప్రతీ సంవత్సరం జూన్ 25న బ్లాక్ డేగా గుర్తుచేసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని ప్రజాస్వామ్య పార్టీల వారు నొక్కి చెబుతారు. 1975లో అప్పటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వ్యతిరేకత పెరిగింది. అలహాబాద్ హైకోర్టు ఆమె ఎంపీగా ఎన్నిక అవడం అక్రమమని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో ఆమె పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కానీ తన అధికారం కోల్పోకుండా ఉండేందుకు ఆర్టికల్ 352 ప్రకారం దేశంలో అపత్‌కాలం(ఎమర్జెన్సీ) విధించారు. దీంతో మూల హక్కులు స్తంభింపజేయబడ్డాయి. విపక్ష నాయకులను, నిజమైన దేశ భక్తులను వేలమందిని అరెస్టు చేశారు. బలవంతపు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు (స్టెరిలైజేషన్) చేపట్టారు. అధికార దుర్వినియోగం అమాంతం పెరిగింది. ప్రతిఘటనలు, ప్రజల పోరాటం ఈ అపత్‌కాలానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు పోరాటం ప్రారంభించారు. ముఖ్యంగా జయప్రకాశ్ నారాయణ, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ, మొరార్జీ దేశాయ్, జార్జ్ ఫెర్నాండిస్ వంటి నాయకులు ప్రజాస్వామ్య రక్షణకు ముందుండి పోరాడారు 1977లో ఎన్నికలు నిర్వహించగా, ప్రజలు ఇందిరా గాంధీకి గట్టి బుద్ధి చెప్పారు. ఆమె పార్టీ ఘోరంగా ఓడిపోయింది. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, దేశానికి తిరిగి ప్రజాస్వామ్యాన్ని అందించారు. ఎమర్జెన్సీ దినం ప్రజలకు "ఎప్పుడు అయినా ప్రజాస్వామ్యంపై దాడి జరిగే అవకాశం ఉంది" అనే అవగాహన కలిగిస్తుంది. ఈ రోజు మనకు పౌర హక్కులు, మౌలిక స్వేచ్ఛ, విపక్ష హక్కు, ప్రెస్ స్వేచ్ఛ వంటి విలువలు ఎంత ముఖ్యమైనవో గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అబాసు పలు చేసి దేశ ప్రజలకు నిర్భంధం కలుగ జేసింది. అందువల్లనే దీనిని బ్లాక్ డే గా పరిగనించి ప్రజా స్వామ్యాన్ని పరి రక్షించాలని ప్రజాస్వామ్య వాదులు పరితపిస్తారు! జై భారత్.. జై జై భారత్ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి కమలానగర్ వాసుల కృతజ్ఞతలు

### శాలువాతో సత్కరించిన కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃవనస్థలిపురం తూర్పు కమలానగర్ కాలనీవాసులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఒక ప్రైవేట్‌వ్యక్తి అట్టి కాలనీ స్థలం నాదే అని ఆర్.డి.ఓ కార్యాలయం నుంచి స్టేటస్ కో ఆర్డర్ కాపీ తీసుకొని వచ్చిన నేపద్యంలో తాము ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సంప్రదించాని స్పందించిన ఎమ్మెల్యే అట్టి కాలనీ నందు ఎన్నో సంవత్సరాల నుంచి కాలనీవాసులు అక్కడే జీవనం సాగిస్తున్నారని ఆర్డీవోకు తెలియజేయడంతో ఆర్‌డివో స్టేటస్ కో ఎత్తివేయడం జరిగిందని, తమ సమస్యపరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకుంటు సన్మానించుకోవడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. తమ సమస్య కేవలం సుధీర్‌రెడ్డి ద్వారానే పరిష్కారం అయిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి, కాలనీ వాసులు టి.వి.రావు, సుబ్బారావు, గణేష్, ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సగం ధరకే బంగారం అమ్ముతామంటూ రాళ్లు-చీరలు ఇచ్చి నిండా మోసగించిన అంతర్ రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తక్కువ ధరకే బంగారంను అమ్ముతామని, తమవద్ద బంగారం ఉందని అమాయకుడిని నమ్మించి, నిండా మోసగించి పరారీ అయిన అంతర్ రాష్ట్ర నిందితుడిని అఫ్జల్‌గంజ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి రూ.40లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్ జిల్లాకు చెందిన జయకుమార్ (50),ఉదయ్ (35),సందీప్ (2)లు కల్సి అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి,అమాయకులను తమవద్ద బంగారు ఉందని, తక్కువ ధరకే అమ్ముతామంటూ చౌటుప్పల్‌లోని భరత్‌నగర్ కాలనీకి చెందిన మునుకుంట్ల నిరంజన్‌కు రెడ్డి అనే వ్యక్తి ఫోన్ చేశారు. అందుకు ఆయన పెద్దగా పట్టించుకోకపోయిన,వారు అతన్ని తరచుగా ఫోన్ చేసేవారని డి.సి.పి. తెలిపారు. అందుకు ఫిర్యాదుదారుడు దిల్‌సుఖ్‌నగర్‌కు రమ్మని వారికి తెలిపారు. చాదర్‌ఘాట్‌కు రూ.65 లక్షల డబ్బును బ్యాగులో తీసుకువచ్చాడు. ఈ ముగ్గురు నిందితులు, ఫిర్యాదుదారుడు అందరుకల్సి చివరికి పుత్లీబౌలి చౌరస్తాకువచ్చి,బ్యాగులోఉన్న డబ్బులను నిందితులకు ఇవ్వగా, ఆ నిందితులు తీసుకువచ్చిన బ్యాగును అందజేసి, వెంటనే నెంబర్ ప్లేట్‌లోని వాహనంమీద పరారయ్యారు. బాధితుడి ఆ బ్యాగును విప్పి చూడగా, అందులో రాళ్లు,చీరలు ఉండడంతో, తాను నిండా మోసపోయానంటూ లబోదిబోమంటు అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈస్ట్ జోన్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కేసును ఓ సవాల్‌గా తీసుకున్న అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను రంగంలోకి దింపి,క్లూస్ టీమ్‌ద్వారా నిందితుల ఆచూకిని సి.సి.టి .వి.ఫుటేజీద్వారా తగిన విచారణ జరిపించి,నిందితుల ఆచూకి తెలుసుకుని, సి.బి.ఎస్.బస్టాండ్‌లో ప్రధాన నిందితుడు ఉన్నట్లు తమ పోలీసులు గుర్తించి, అతన్ని అరెస్టు చేసి, అతనివద్దనుంచి 40లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులకోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎన్. రవి తెలిపారు. ఈ దాడి కేసును అదనపు డి.సి.పి. జె. నర్సయ్య,సుల్తాన్‌బజార్ ఏ.సి.పి. ఎం. మట్టయ్య,ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. రవి కిరణ్,డి.ఎస్.ఐ. పి. రాంకిషన్, క్రైమ్ పోలీసు సిబ్బంది మహ్మద్ యాసీన్ షరీఫ్, శ్రీకాంత్ బిడ్లా,జె. జితేందర్, మహ్మద్ సులేమాన్,జి. శ్రీకాంత్, విశాల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసును ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, అంతర్ రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేయడంతో ఎంతో శ్రమించిన వారందరికి నగర పోలీసు కమీషనర్‌ద్వారా తగిన రివార్డును అందజేస్తానని డి.సి.పి. బాలస్వామి పేర్కొన్నారు.

## కొత్త కవుల వేదిక 'విశ్వసాహితి'-హైమవతి భీమన్న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవిశ్వసాహితీ,అఖిల భారతీయ భాషా సాహిత్యసమ్మేళన్-సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచసంగీత దినోత్సవాన్ని అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వేదికపై నిర్వహించారు. లలిత సంగీత కార్యక్రమం,కవిసమ్మేళనం నిర్వహించారు.లలితసంగీత గాయని, భీమన్నసాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొత్త కవులకు,సంగీతవేత్తలకు విశ్వసాహితీ ఓ వేదికగా నిలిచిందని, విశ్వసాహితీ వ్యవస్థాపకులు పోతుకూచి సాంబశివరావు గొప్ప దార్శనికుడని,తెలుగు సాహిత్య,సాంస్కృతిక వికాసానికి పోతుకూచి చేసిన సేవలు గొప్పవని ఆమె అన్నారు. అఖిల భారతీయ సాహిత్య సమ్మేళన్ దక్షణభారత ఇన్ ఛార్జ్,ఉపాధ్యక్షులు కడారు సత్యమూర్తి సభకు అధ్యక్షత వహించారు.గోళ్ళమూడి పద్మావతి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.కథక్ నృత్యగురువు అంజిబాబు,కవి తంగిరాల చక్రవర్తి అతిథులుగా పాల్గొన్నారు.పొన్నం రాజయ్యగౌడ్,గజవెల్లి దశరథరామయ్య,సుతారపు వెంకటనారాయణ,ఆకెళ్ళ వెంకటసుబ్బలక్ష్మి,డా. నాగేశ్వరరావు,గుళ్ళపల్లి ఆంజనేయులు,మహేశ్‌దుర్గే,లలితవాణి,కే.రాధాకృష్ణ కవిసమ్మేళనంలో పాల్గొన్నారు.గోళ్ళమూడి పద్మావతి బృందం చే లలితసంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంద్రాణి శిష్యులు ప్రజ్వల్ చారి,ప్రసన్నలక్ష్మి, సాయిరమ్య,శ్రీనిక,వేదశ్రీలలిత గీతాలను ఆలపించారు.

## డయల్ 100 కాల్‌కు స్పందించిన సైఫాబాద్ పోలీసులు-పోయిన బ్యాగును రికవరీ చేసిన పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డయల్-100 కాల్‌కు సైఫాబాద్ పోలీసులు వెంటనే స్పందించి,ఏకంగా పోగొట్టుకున్న బ్యాగును పోలీసులు వెంటనే రికవరీ చేసి,సంబంధిత యాజమానికి అప్పగించినందుకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సోమవారం తన కార్యాలయానికి సైఫాబాద్‌కు చెందిన పెట్రో కార్-1లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి. పురుషోత్తం కుమార్,,వై.విజయ్‌కుమార్‌కు ప్రత్యేకంగా నగదు బహుమతి అందజేసిసత్కరించి,ప్రొత్సాహక సర్టిఫికేట్‌ను అందజేశారు. లక్డికాపూల్‌లోని బస్టాప్‌వద్ద ఒక బ్యాగు పోయిందని డయల్ 100కు తగిన సమాచారం లభించడంతో, వెంటనే స్థానిక పోలీసులు స్పందించి, తనిఖీ నిర్వహించగా, పోగొట్టుకున్న బ్యాగును ఇద్దరు కానిస్టేబుళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాగులో 8తులాల బంగారం, 15వేల నగదు,మొబైల్ ఫోన్,ఇతర వస్తువులు ఉన్నాయని,వాటిని ఇద్దరు కానిస్టేబుళ్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్‌కు తగిన సమాచారం అందించగా, వెంటనే బ్యాగు పోగొట్టుకున్న బ్యాగు యాజమానికి తమ ఇద్దరు కానిస్టేబుళ్లు బ్యాగును



అప్పగించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లుగానున్న రౌడీషీటర్లకు సోమవారం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్ ప్రత్యేకంగా హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంతోకల్సి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాల్పడితే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## 'సినిమా థియేటర్లలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'సినిమాథియేటర్లలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'అని కోరుతూ తెలంగాణ సినీ థియేటర్ ఎంప్లాయిస్‌యూనియన్ సీఐటియూ ఆధ్వర్యంలో చిక్కడపల్లి లేబర్‌కమిషనర్ కార్యాలయంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.రాష్ట్రంలో అన్ని సినిమా థియేటర్లలో ఇన్‌స్పెక్షన్ చేసి కార్మికులకు అందరికి ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్ ఇవ్వాలని కోరారు.ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేయలని కోరారు.కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని కోరారు. మొత్తం 11 డిమాండ్లతో ధర్నా నిర్వహించారు.ఈమేరకు ఓ వినతి పత్రాని కమిషినర్‌కు అందించారు. ఎన్.మారన్న(రాష్ట్ర అధ్యక్షులు),కార్యద ర్శి కే.అరుణ్,సి.పుల్లారావు, రామస్వామి,కమలాకర్‌గౌడ్, సుధాకర్, వీరనారాయణ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు.

# మెదక్ జిల్లాలో ఉత్సాహంగా రైతు విజయోత్సవ సంబరం

**- మెదక్ జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా రైతు విజయోత్సవ కార్యక్రమం**

**- జిల్లాలో 2,55,637 మంది రైతుల ఖాతాల్లో రూ.214.13 కోట్లు జమ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తదితరులు. పాల్గొన్నారు. కొల్చారం మండలం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు ఆసక్తిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
రైతులకు భరోసా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు విడుదల చేసిందని తెలిపారు.
తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం



అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటుందని ఆకలి తీర్చే అన్నదాతలకు, ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు రైతులకు బలాన్ని ఇచ్చే విధంగా 'రైతుకు భరోసా' కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గత 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అని అన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, రైతుకు ఉన్నత గౌరవాన్ని కలిగించడమే లక్ష్యంగా చేపట్టిన చర్యగా పేర్కొనవచ్చు. ఇది ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనం గా పేర్కొన్నారు
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ "ఆకలి తీరే అన్నదాతకు అర్థిక దిక్కుగా నిలవాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. రైతుల హక్కులను కాపాడటమే కాదు, వారికి అవసరమైన సహాయం ఇవ్వడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రైతు వేదిక నుండి ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# నూతన దాబా ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీ కేంద్రంలో మైనెల్లి తండా నాయకులు పరుశరామ్ నూతన ధాబా ప్రారంభోత్సవంలో మంగళవారం పాల్గొని రిబ్బన్ కటింగ్ చెసి ప్రారంభించి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ విఠల్ రావు పాటిల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి మారుతీ నాయక్ సుభాష్ విఠల్ ఉప సర్పంచ్ లక్ష్మణ్ విజయ్ శంకర్ బీ.రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు సామాగ్రి పంపిణీ

# : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల గిరిజన బాలుర పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం విద్యా పై ప్రత్యేక శ్రద్ధ పనీచేస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా విద్యను ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నామని విద్య ఉంటేనే ఏదైనా సాధిస్తారని ఉద్దేశంతో ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు




అలాగే గురుకుల పాఠశాలలు మరియు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కావలసిన నిత్యవసర సామాగ్రిని మొత్తం 14 వస్తువులను విద్యార్థులకు అందించింది అందులో 1.పెట్టే 2.ప్లేట్ 3.గ్లాస్4.కర్రీ బౌల్, 5,చెంచా 6 బెడ్ షీట్ 7.కార్పెట్,8, టవలు,9, స్పోర్ట్స్ డ్రెస్10.నైట్ డ్రెస్,11నోట్ పుస్తకాలు12, పాఠ్య పుస్తకాలు,13




బనియన్,14,టవల్ వంటి నిత్యఆవసర వస్తువులు పాఠశాల ప్రారంభమైన మొదటి వారంలోనే అందించడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గత పది సంవత్సరాల నుండి విద్యార్థుల డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే డైట్ మరియు కాస్మోటింగ్ చార్జీలను 40 శాతానికి పెంచడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు కావున ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల ఇంత శ్రద్ధతో విద్యార్థులకు అన్ని విధాలుగా అవసరమయ్యే వన్ని అందుబాటులో ఉంచారు కనుక విద్యార్థులందరూ మంచి విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే ఉపాధ్యాయులకు మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థుల హాస్టల్ ప్రధానోపాధ్యాయులు బాలమణి, వినోద్ పాటిల్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి పట్లోళ్ల నాగిరెడ్డి శ్రీకాంత్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - ఎస్సై బి.తిరుపతి రెడ్డి






బెజ్జంకి,మేజర్ న్యూస్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని బెజ్జంకి ఎస్సై బి.తిరుపతిరెడ్డి సూచించారు.యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బాలుర, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కేజీబీవీ పాఠశాలల విద్యార్థులచే మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులు మానవహారం చేపట్టి మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తు పదార్థాల బారినపడకుండా ఉండాలని,మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు గమనించాలని.గ్రామాలలో డ్రగ్స్,గంజాయి ఆనవాళ్లు లేకుండా చేసి డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఎవరైనా మాదకద్రవ్యాలు వాడినట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.మత్తు పదార్థాలు ఎవరు కలిగి ఉన్న,విక్రయించిన,అక్రమంగా రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై తిరుపతి రెడ్డి హెచ్చరించారు.ఏఎస్సై శంకర్ రావు,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ పనితీరుపై ఎస్పీ పర్యవేక్షణ

**- జిల్లా స్థాయి డ్యూటీ మీట్ ముగింపు సందర్భంగా పరిశీలన**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లా స్థాయి రెండవ డ్యూటీ మీట్ ముగింపు సందర్భంగా సంగారెడ్డి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలకు చెందిన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌ల పనితీరును జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ (ఐపీఎస్) మంగళవారం ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు శునకాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, నేరస్థలాల్లో బాంబులు, మాదకద్రవ్యాల గుర్తింపులో జాగిలాల పాత్రను ప్రత్యక్షంగా పరిశీలించారు. డాగ్ హ్యాండ్లర్లు తగిన ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే బాంబ్ డిస్పోజల్ టీం విఐపిల రాకపోకల రూట్లలో, సమావేశ ప్రదేశాల్లో భద్రతా తనిఖీలు ఎలా జరుగుతాయన్న అంశాలపై వివరణ ఇచ్చారు. డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్లు, డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, హ్యాండ్‌హెల్డ్ డివైసులు వంటి ఆధునిక పరికరాల వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసుల నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి డ్యూటీ మీట్ లు నిర్వహించడం జరుగుతోంది. జిల్లాలో ప్రతిభ కనబరిచినవారిని జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తాం. రాష్ట్ర స్థాయిలో మేళవింపు ప్రదర్శించి, జిల్లా పేరు ప్రతిష్టాత్మకంగా నిలుపాలి," అని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ నరేందర్, అడ్మిన్ ఆర్ఐ రామరావు, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియేల్, డాగ్ హ్యాండ్లర్లు జగదీశ్వర్, మొగులయ్య, అంజయ్య, విశ్వనాథ్, హనుమంతు, బాంబ్ డిస్పోజల్ టీమ్ సభ్యులు హరిసింగ్, జియా, ఇమ్రాన్, నారాయణరావు, షఫ్ఫి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగ మార్చింది ప్రజా ప్రభుత్వం

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

◆ రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో ౯౦౦౦ కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ

◆ జిల్లాలో 3,75,౯32 మంది రైతుల ఖాతాలలో రూ.425.17 కోట్లు జమ

◆ 18 నెలల కాలంలో రాష్ట్రంలో 8౦,౦౦౦ కోట్ల రూపాయలు వ్యవసాయ అభివృద్ధికి కేటాయింపు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామం లో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులను ,అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయాన్ని జమచేసి రైతులకు అండగా నిలిచిందన్నారు.సంగారెడ్డి జిల్లా లో 3,12879మంది రైతుల ఖాతాలలో రూ. 383.48 కోట్ల రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు రైతు భరోసా డబ్బులను వినియోగించుకొని ధాన్యమైన ఎరువులు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలని ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో
- రూ.425.17 కోట్లు జమ
- రైతు సంబరాల్లో మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్: రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలంగాణ రాష్ట్ర వైద్యరవ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామం లో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేశామ్మన్నారు. సంగారెడ్డి జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ. 425.17 కోట్లు రూపాయలు లబ్ధిదారులకు ఇచ్చినట్లు ఆయన వివరించారు. 18 నెలల కాలంలో రాష్ట్రంలో 80,000 కోట్ల రూపాయలు వ్యవసాయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. జిల్లా లో 3,12879మంది రైతుల ఖాతాలలో రూ. 383.48 కోట్ల రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేవ-మే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా ఈరోజుకి రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి మంగళవారం నిర్వహించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మీ

రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధ్వర్యంలో ఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మన నారాయ-ణఖేడ్ నియోజకవర్గానికి 108 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం కింద రైతులందరికీ వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఇది ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారూ ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నిజాంపేట్ మండల నాయకులు రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా సంబరాలు



రేగోడు మేజర్ న్యూస్: రైతు భరోసా సంబరాలను మంగళవారం రేగోడు లో ప్రజాప్రతినిధులు ,పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి టపాసులు కాల్చి ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రైతు వేదికల వద్ద మండల వ్యవసాయ అధికారి జావిద్ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా( వీడియో కాన్ఫరెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యాం రావు కులకర్ణి, మాజీ జడ్పిటిసి రాజేందర్ పాటిల్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ ,ఫాజిల్, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి, పార్టీ శ్రేణులు, పీరియా నాయక్, మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.